www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

బుధవారం 4, డిసెంబర్ 2024 పేజీలు: 04





# తాగుబోతు తీరు మారలే..

## వసూళ్ల దండా ఆగలే..!

- పోలీసు కేసు నుంచి విముక్తి కల్పిస్తానని రైస్ మిల్లర్‌తో రూ.లక్ష దండుకున్న బ్లాక్ మెయిలర్..
- ఫోకస్ న్యూస్‌లో కళ్ళకు కట్టినట్లుగా కథనం వెలువరించిన మారని తీరు

వనపర్తి ప్రతినిధి, నేటి ఫోకస్ న్యూస్:

**రేవంత్ మిత్రమండలి సభ్యుడి పేరుతో** వసూళ్ల దందాకు పాల్పడుతున్న ఓ తాగుబోతు బ్లాక్ మెయిలర్ వ్యవహారాలపై ఫోకస్ న్యూస్ తాజాగా పలు అంశాలను వెలుగులోకి తెచ్చినా సదరు బ్లాక్ మెయిలర్ తన వసూళ్ల దందాను మాత్రం ఆపడం లేదు.. తీరు మార్చుకోవడం లేదని జిల్లాకు చెందిన కీలకమైన ప్రజాప్రతినిధులు వ్యాఖ్యానిస్తున్నారు. ఫోకస్ న్యూస్ కథనం జిల్లాతో పాటుగా రాష్ట్రవ్యాప్తంగా బ్లాక్ మెయిలర్ దురాగతాలపై ఆరా తీస్తున్న తరుణంలోనే వనపర్తి జిల్లాలోని పెద్దమందడి మండలంలో మరో మిగతా 2లో..








# అన్నదమ్ముల్లా రిజర్వేషన్లు పంచుకుందాం

- ఎస్సీలంటే కేవలం మాల మాదిగలే కాదు.. ఇంకా 57 ఉప కులాలు ఉన్నారు
- రిజర్వేషన్ ఫలాలు అందరికీ అందాలంటే, జనాభా దామాషా ప్రకారం ఎస్సీ వర్గీకరణ జరగాల్సిందే..
- మాదిగ మేధావుల ఫోరం గౌరవ అధ్యక్షులు ప్రొఫెసర్ చింతకింది ఖాసీం

వివరాలు 02లో..



# విద్యుత్ సమస్యలు వెంటనే పరిష్కరించాలి

## రైతులను ఇబ్బంది పెడితే చర్యలు తప్పవు

- పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఆదేశాలు వివరాలు 02లో..

- సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపుతుంది..
- నాణ్యమైన విద్యుత్తు అందించేందుకు సబ్ స్టేషన్ల ఏర్పాటు..
- గ్రామస్థాయిలో విద్యుత్ సమస్యలను గుర్తించాలి
- ఇబ్బందులు పెడితే చర్యలు తప్పవు: పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

పాలకుర్తి, (నేటి ఫోకస్ న్యూస్)- డిసెంబర్ 03:

**మండల కేంద్రంలోని** మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విద్యుత్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి విద్యుత్ సమస్యలు వెంటనే పరిష్కరించేందుకు విద్యుత్ శాఖ అధికారులు మిగతా 2లో..



# తాగుబోతు తీరు మారలే..

(మొదటిపేజీ తరువాయి..)

వసూళ్ల పర్వం వెలుగులోకి వచ్చింది. మండలంలోని ఓ రైస్ మిల్లర్ ధాన్యాన్ని నిర్దేశించిన సమయానికి ప్రభుత్వానికి అప్పజెప్పకపోవడంతో సివిల్ సప్లై అధికారులు కేసు నమోదు చేయడంతో సదరు మిల్లు యజ మాని జైలుకు వెళ్లాల్సి వస్తోందని తీవ్ర ఆందోళనకు గురయ్యారు. డిసెంబర్ మొదటి వారంలో తన ఇంట్లో వివాహ శుభకార్యం ఉండడంతో కేసు నుండి కొద్ది రోజులు వెసులుబాటు కల్పించాలని స్థానిక నాయకుల ద్వారా చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. సదరు మిల్లు యజమాని జైలుకు వెళ్లక తప్పదనే ఆందోళనతో ఎలాగైనా శుభకార్యం జరిపేందుకు కొంత వెసులుబాటు కల్పించే నాయకుడి కోసం ప్రయత్నాలు మొదలెట్టాడు. ఈ తరుణంలోనే తాగుబోతు బ్లాక్ మెయిలర్ చెవిలో పడడంతో వెంటనే రంగంలోకి దిగి పోలీసులతో మాట్లాడి జైలుకు వెళ్లకుండా కాపాడతానని హామీ ఇచ్చి లక్ష రూపాయలు దండుకున్నాడు. డబ్బులు దండుకుని పోలీసులను మేనేజ్ చేయలేకపోవడంతో ఆందోళనకు గురైన రైస్ మిల్లర్ ఇంట్లో జరిగే వివాహ వేడుక తాను లేకుంటే నిలిచిపోయే అవకాశం ఉందని జిల్లాకు చెందిన ఓ కీలక ప్రజా ప్రతినిధిని ఆశ్రయించి తమ గోడును వెల్లబోసుకోవడంతో పాటుగా తాగుబోతు బ్లాక్మెయిలర్ కు లక్ష రూపాయలు ఇచ్చిన ఉదంత ఘటనను ఆ ప్రజా ప్రతినిధితో వెళ్లబోసుకున్నారు. ఇంట్లో జరిగే వివాహ శుభకార్యం నిలిచిపోకుండా కొన్ని రోజులు వెసులుబాటు కల్పిస్తూ పోలీసులను సదరు ప్రజాప్రతినిధి కోరడంతో రైస్ మిల్లర్ కు ఉపశమనం కలిగింది. కానీ సదరు తాగుబోతు బ్లాక్ మెయిలర్ తీసుకున్న లక్ష రూపాయలు తిరిగి ఇవ్వకపోవడం మండలంలో చర్చనీయాంశంగా మారింది. వసూళ్ల పర్వాన్ని ఫోకస్ న్యూస్ దినపత్రికలో కళ్ళకు కట్టినట్లు ప్రచురించిన రోజే ఉమ్మడి జిల్లాతో పాటు రాష్ట్ర రాజధాని నగరంలో తీవ్ర చర్చ జరుగుతున్నప్పటికీ వసూళ్ల పర్వానికి అలవాటు పడిన ఆ తాగుబోతు బ్లాక్ మెయిలర్ రైస్ మిల్ యజమానిని ఆశ్రయించి లక్ష దండుకొని పనిచేయకపోవడంతో తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి.



# విద్యుత్ సమస్యలు పరిష్కరించాలి

(మొదటిపేజీ తరువాయి..)

దృష్టి పెట్టాలని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి విద్యుత్ అధికారులను ఆదేశించారు. విద్యుత్ శాఖ స్టేషన్ ఘన్పూర్ డిఈ రాంబాబు, పాలకుర్తి ఏడిఈ శ్రీనివాస్ తో పాటు విద్యుత్ శాఖ అధికారులతో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించి గ్రామాల్లో నెలకొన్న విద్యుత్తు సమస్యలను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు గ్రామాల వారీగా విద్యుత్ శాఖ అధికారులు, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. గ్రామాల్లో నెలకొని ఉన్న విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం చర్యలు చేపట్టేందుకు ప్రణాళికను సిద్ధం చేయాలని ఆదేశించారు. లూజ్ లైన్ల సమస్య తీవ్రంగా ఉందని రైతులు తమ దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. లూజ్ లైన్ సమస్యలు పరిష్కరించి మిడిల్ పోల్స్ ఏర్పాటు చేసేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వ్యవసాయ బోరుబావులకు విద్యుత్ స్తంభాలు అందుబాటులో లేకపోవడంతో రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని, వాటిని పరిష్కరించేందుకు విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో గతంలో ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు ప్రమాదకరంగా ఉండడంతో ప్రాణహాని జరుగుతుందని సమీక్షలో ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్ఫార్మర్లను తొలగించేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. గ్రామస్థాయిలో నెలకొని ఉన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపుతోందని తెలిపారు. రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పెట్టిందన్నారు. గ్రామస్థాయిలో విద్యుత్ అధికారులు రైతులతో కలిసి సమస్యను గుర్తించి వాటిని వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం రైతులకు ఇబ్బందులు పెడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. పాలకుర్తి మండలంలో 400 మిడిల్ పోల్స్, కొడకండ్ల మండలంలో 300 మిడిల్ పోల్స్ ఏర్పాటు చేసి రైతుల సమస్యలను పరిష్కరించాలన్నారు. విద్యుత్ ఓవర్ లోడ్ సమస్యను పరిష్కరించి, రైతులకు నాణ్యమైన విద్యుత్ను అందించేందుకు పాలకుర్తి మండలంలో తొర్రూరు, మల్లంపల్లి, ముత్తారం గ్రామాల్లో మూడు సబ్ స్టేషన్లను మంజూరు చేయించామని, వెంటనే నిర్మాణ పనులు పూర్తిచేసి వాడుకలోకి తీసుకురావాలని ఆదేశించారు. కార్యక్రమంలో విద్యుత్ శాఖ సమీక్షలో పాలకుర్తి అర్బన్ ఏఈ ఆవిరినేని రణధీర్‌రావు, రూరల్ ఏఈ బోయిని సత్తయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, పాలకుర్తి ఏఎంసీ వైస్ చైర్మన్ అనుముల మల్లారెడ్డి, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, పాలకుర్తి దేవ స్థానం మాజీ చైర్మన్ చిలువేరు కృష్ణమూర్తి, విద్యుత్ శాఖ సబ్ ఇంజనీర్లు రాంబాబు, రాకేష్, మన్విత ఏవో గోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

## రైతులను ఇబ్బంది పెడితే చర్యలు





**నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు-డిసెంబర్ 3:**

పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విద్యుత్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి. విద్యుత్ శాఖ స్టేషన్ ఘన్పూర్ డిఈ రాంబాబు,పాలకుర్తి ఏడిఈ శ్రీనివాస్ లతో పాటు విద్యుత్ శాఖ అధికారులతో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించి గ్రామాల్లో నెలకొని ఉన్న విద్యుత్తు సమస్యలను తెలుసుకున్నారు. గ్రామాల వారీగా విద్యుత్ శాఖ అధికారులు, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించి ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో నెలకొని ఉన్న విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం చర్యలు చేపట్టేందుకు ప్రణాళికను సిద్ధం చేయాలని,లూజ్ లైన్ల సమస్య తీవ్రంగా ఉందని రైతులు తమ దృష్టికి తీసుకువచ్చారని,లూజ్ లైన్ సమస్యలు పరిష్కరించి మిడిల్ పోల్స్ ఏర్పాటు చేసేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని, వ్యవసాయ బోరుబావులకు విద్యుత్ స్తంభాలు అందుబాటులో లేకపోవడంతో రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వాటిని పరిష్కరించేందుకు విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయాలని, గ్రామీణ ప్రాంతాల్లో గతంలో ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు ప్రమాదకరంగా ఉండడంతో ప్రాణహాని జరుగుతుందని, ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్ఫార్మర్లను తొలగించేందుకు చర్యలు చేపట్టాలని,గ్రామస్థాయిలో నెలకొని ఉన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపుతోందని, రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం దృష్టి పెట్టిందని,గ్రామస్థాయిలో విద్యుత్ అధికారులు రైతులతో కలిసి సమస్యను గుర్తించి వాటిని వెంటనే పరిష్కరించాలని,విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం రైతులకు ఇబ్బందులు పెడితే చర్యలు తప్పవని, పాలకుర్తి మండలం లో 400 మిడిల్ పోల్స్,కొడకండ్ల మండలంలో 300 మిడిల్ పోల్స్ ఏర్పాటు చేసి రైతుల సమస్యలను పరిష్కరించాలని,విద్యుత్ ఓవర్ లోడ్ సమస్యను పరిష్కరించి, రైతులకు నాణ్యమైన విద్యుత్ను అందించేందుకు పాలకుర్తి మండ లంలో తొర్రూరు, మల్లంపల్లి, ముత్తారం గ్రామాల్లో మూడు సబ్ స్టేషన్లను మంజూరు చేయించామని,వెంటనే నిర్మాణ పనులు పూర్తి చేసి వాడుకలోకి తీసుకురావాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ సమీక్షలో పాలకుర్తి అర్బన్ ఏఈ ఆవిరినేని రణధీర్ రావు,రూరల్ ఏఈ బోయిని సత్తయ్య,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగానికు మారస్వామి గౌడ్, పాలకుర్తి ఏఎంసీ వైస్ చైర్మన్ అనుముల మల్లా రెడ్డి, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, పాలకుర్తి దేవస్థానం మాజీ చైర్మన్ చిలువేరు కృష్ణ మూర్తి, విద్యుత్ శాఖ సబ్ ఇంజనీర్లు రాం బాబు, రాకేష్, మన్విత ఏవో గోపాల్ రెడ్డి పాల్గొన్నారు.







# అన్నదమ్ముల్లా రిజర్వేషన్లు పంచుకుందాం

**ఫోకస్ న్యూస్, బషీర్ బాగ్ కంటోన్మెంట్-డిసెంబర్ 3:**

ఎస్సీలంటే మాల మాదిగలె మాదిగలే కాదు అని, 57 కులాలకు న్యాయం జరగాలంటే ఎస్సీ వర్గీకరణ జరగాల్సిందేనని, మాదిగ మేధావుల ఫోరం గౌరవ అధ్యక్షులు, ప్రొఫెసర్ చింతకింది కాసిం అన్నారు. మంగళవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో మాదిగ మేధావుల ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ప్రొఫెసర్ కాసిం హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ కాసిం మాట్లాడుతూ.. స్వతంత్ర భారత దేశంలో 75 సంవత్సరాల కాలంలో ఎస్సీల రిజర్వేషన్లను కేవలం మాల మాదిగలే అనుభవిస్తున్నారని, మిగతా 57 ఉప కులాలకు రిజర్వేషన్ ఫలాలు అందక చట్టసభల్లోకి వెళ్ళక, యూనివర్సిటీలోకి కూడా వాళ్ళు రాలేకపోతున్నారని తెలిపారు. కాబట్టి తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టు తీర్పు ధర్మాసరాన్ని గౌరవించి రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణను జనాభా దామాషా ప్రకారం అమలు చేయాలని, మాదిగ మేధావుల ఫోరం తరపున డిమాండ్ చేశారు. గతంలో 2000 నుండి 2004 వరకు ఎస్సీ వర్గీకరణ అమలు అయితే మాదిగ, మాదిగ ఉపకులాలు విద్య ఉద్యోగ రాజకీయ రంగాలలో ప్రయోజనం పొందారని, దాని జీర్ణించుకోలేక మాలలు కోర్టులో కేసు వేసి రిజర్వేషన్ ఫలాలను అందరికీ అందకుండా కుట్ర చేస్తున్నారని అది సరైన పద్ధతి కాదని ఆయన హెచ్చరించారు. రాజ్యాంగంలోని 341 ఆర్టికల్ వర్గీకరణకు వ్యతిరేకం కాదు అని సుప్రీంకోర్టు తీర్పునిచ్చిందని, అందరికీ సామాజిక న్యాయం జరగాలంటే మాలలు రిజర్వేషన్లు వ్యతిరేకించకుండా, అన్నదమ్ముళ్ల రిజర్వేషన్లను పంచుకుందామని, దళితుల మధ్య ఐక్యత రావాలంటే వర్గీకరణ జరగల్సిందేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాదిగ మేధావుల ఫోరం అధ్యక్షులు డాక్టర్ ఆరేపల్లి రాజేందర్, గౌరవ సలహాదారులు పల్లెల వీరస్వామి, ఉపాధ్యక్షులు సాయిబాబా, నర్సయ్య, దర్శనం జాన్, గుమ్మడి సతీష్,7 తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్య కార్మికులు భగవంతుడితో సమానం

**-పారిశుధ్య కార్మికులకు సన్మానం చేస్తే భగవంతునికి సన్మానం చేసినట్లే**

**- స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి**




వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్: మున్సిపాలిటీ కార్మికులు దేవుడితో సమానమని వారికి సన్మానం చేస్తే దేవుడికి చేసినట్లేనని ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు. ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల్లో భాగంగా మూడవ రోజైన మంగళవారం మున్సిపాలిటీ దినోత్సవంగా జరుపుకోవడం జరిగింది. స్థానిక దాచ లక్ష్మయ్య ఫంక్షన్ హాల్లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డితో పాటు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) సంచిత్ గంగ్వార్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. మున్సిపాలిటీ దినోత్సవం సందర్భంగా పారిశుధ్య కార్మికులకు ఫంక్షన్ హాల్లో మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఉత్తమ సేవలు అందిస్తున్న పారిశుధ్య కార్మికులు, వాటర్ మెన్, ఎలక్ట్రిసిటీ పని చేసే వారిని శాలువాలతో సన్మానం చేసి ప్రశంసా పత్రాలను అందజేశారు. అదేవిధంగా పారిశుధ్య కార్మికులకు ఏకరూప దుస్తులు, మెప్మా మహిళా సంఘాల సభ్యులు 20 సంఘాలకు రూ. 2 కోట్ల 30 లక్షల యాభై వేల రూపాయల బ్యాంక్ లింకేజీ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు మాట్లాడుతూ మున్సిపల్ సిబ్బంది బాగా పనిచేసి వనపర్తి జిల్లాను అద్దం లాగ పరిశుభ్రంగా తీర్చిదిద్దారని కొనియాడారు. వనపర్తి పట్టణంలోని 33 వార్డుల్లో దాదాపు లక్ష మందికి దోమలు కుట్టకుండా వ్యాధులు ప్రబలకుండా మున్సిపల్ సిబ్బంది తమ పారిశుధ్య కార్యక్రమాల ద్వారా కాపాడుతున్నారని తెలియజేశారు. తమ ఆరోగ్యాలను ఫణంగా పెట్టి ఉదయాన్నే వార్డులను శుభ్రం చేస్తారని ప్రజలకు వాటర్మెన్లు ప్రజలకు అవసరమైన తాగునీటినీ సరఫరా చేస్తారని అందుకే వారిని సన్మానం చేయడం అంటే భగవంతుని సన్మానం చేయడమే అని పేర్కొన్నారు. సరిగ్గా ఇదే రోజున రాష్ట్ర వ్యాప్తంగా ఓట్ల లెక్కింపులో 92 లక్షల ఓట్లు వేసి అధికారం కట్టబెట్టినందుకు ధన్యవాదాలు తెలిపారు. పారిశుధ్య కార్మికుల సమస్యలు ప్రభుత్వానికి వివరించి పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతకు ముందు డిసెంబర్ 3న తెలంగాణా ఉద్యమకారుడు శ్రీకాంతా చారి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తెలంగాణ ఉద్యమంలో ఉద్యమాన్ని రగలించి ముందుకు తీసుకువెళ్లడంలో శ్రీకాంత చారి ఘనకీర్తిని సాధించాడని కొనియాడారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, మున్సిపల్ చైర్మన్ పి. మహేష్, వైస్ చైర్మన్ కృష్ణ, మున్సిపల్ కమిషనర్ పూర్ణ చందర్, ఇతర అధికారులు, వార్డు కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రజాపాలన విజయోత్సవాలు



## అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా వివిధ పరికరాలు పంపిణీ

## బిజెపి బీఆర్ఎస్ నేతలపై మండిపడ్డ ఎమ్మెల్యే శ్రీ గణేష్

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ డిసెంబర్ 03: అంతర్జాతీయం దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా, దివ్యాంగులకు అవసరమైన వివిధ సహాయ పరికరాలను, కంటోన్మెంట్ శాసన సభ్యులు శ్రీ గణేష్ అందించారు. మంగళవారం నాడు మారేడ్ పల్లి మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన దివ్యాంగుల సాధికారత కార్యక్రమానికి ఎమ్మెల్యే శ్రీ గణేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీ గణేష్ మాట్లాడుతూ... 202 మంది అర్హులైన దివ్యాంగులను గుర్తించి దాదాపు 18 లక్షల రూపాయల విలువచేసే సహాయక పరికరాలను అందించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం దివ్యాంగుల సాధికారత కోసం ఎంతో కృషి చేస్తుందని, అర్హులైన వారిని గుర్తించి ట్రై సైకిల్, వీల్ చైర్, హియరింగ్ ఎయిడ్ లాంటి 19 రకాల పరికరాలు అందిస్తున్నట్లు చెప్పారు. కాంగ్రెస్ ప్రజాపాల విజయోత్సవం జరుపుకుంటున్న సమయంలో ప్రతిపక్షాలు అర్థం లేని ఆరోపణ చేస్తున్నారని బి, బిజెపి నాయకులపై ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు. గత పది ఏళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వం చెయ్యని పనులను ఏడాదిలోనే కాంగ్రెస్ ప్రభుత్వం చేసి చూపించిందని అన్నారు. బిజెపి పేదల అకౌంట్ లో 15 లక్షల రూపాయలు వేస్తామని, ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి, ప్రజలను మోసం చేశారని, ఆ పార్టీ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ప్రజలకు సమాధానం చెప్పాలని తెలిపారు. కంటోన్మెంట్ ప్రాంతంలో గత ఐదేళ్లుగా బోర్డు ఎన్నికలు నిర్వహించకుండా నామినేటెడ్ మెంబెర్ తో నెట్టుకొస్తున్నారని ఇది ప్రజాస్వామ్యానికి వ్యతిరేకం అని అన్నారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి రేవంత్ రెడ్డిని విమర్శించే ముందు కేంద్ర బడ్జెట్లో తెలంగాణ కు అని నిధులు తీసుకొచ్చారో చెప్పారని సవాలు విసిరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బిసి కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్, జిహెచ్ఎంసి డిప్యూటీ జోనల్ కమిషనర్ సమ్మయ్య, స్థానిక కార్పొరేటర్ కొంత దీపిక, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# దివ్యాంగులు మనోధైర్యంతో ముందుకు సాగాలి

**సాటి మనిషిని ప్రేమించడం మానవత్వం**

**ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్**

మహబూబాబాద్(నేటి ఫోకస్ న్యూస్)డిసెంబర్ 03




జిల్లా కేంద్రంలోని మంగళవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అంతర్జాతీయ దివ్యాం గుల దినోత్సవం జాతీయ గ్రామీణ అభివృద్ధి సంస్థ, దివ్యాంగుల సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్, డాక్టర్ భూక్య మురళి నాయక్, జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్లు స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో, హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో మనోధర్యంతో విద్య, ఉపాధి, వ్యాపార రంగాల్లో దివ్యాంగులు ముందుకు సాగాలని, కోరారు రాష్ట్ర ప్రభుత్వం దివ్యంగుల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి వారి అభివృద్ధికి కృషి చేస్తుందని అన్నారు, మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్, మాట్లాడుతూ దివ్యాంగుల కోసం ప్రభుత్వం కేటాయించిన వీల్ చైర్స్, ట్రై సైకిల్స్, మోటార్స్ సైకిల్స్, పెన్షన్స్, తదితర సౌకర్యాలు కల్పిస్తున్నామని.. వారికోసం ప్రత్యేక బ్యాంకు సబ్సిడీ రుణాలను తదితరాంశాలను పరిశీలించి కృషి చేస్తామని అన్నారు. జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్‌లి మాట్లాడుతూ దివ్యాంగుల కోరికల మేరకు పరిశీలించి, అన్ని పరిష్కరిస్తామని జిల్లా వ్యాప్తంగా ఉన్న దివ్యాంగుల కోసం ప్రత్యేక సమయం కేటాయిస్తామని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన్ రాజు, డిపిఓ హరిప్రసాద్, దివ్యాంగుల సంఘం నాయకులు తదితరులు వారి సంక్షేమపై మాట్లాడారు. అనంతరం దివ్యాంగుల క్రీడా పోటీలలో ప్రతిభ కనబరిచిన వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగులు వెల్ఫేర్ అధికారిని, ధనమ్మ, సిడిపిఓలు శిరీష, నిలోఫర్, ఎల్లమ్మ, ఉష రాణి, సులోచన పాల్గొన్నారు.

# బస్తి దావఖానాలను అకస్మిక తనిఖీ చేసిన కార్పొరేటర్ ముద్దం



**రోగులకు మెరుగైన వైద్యం మందులు అందించాలని ఆదేశాలు**

**ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్**

ఫోకస్ న్యూస్, ఓల్డ్ బోయిన్ పల్లి కంటోన్మెంట్ డిసెంబర్ 03: బస్తీ దావఖానాలలో రోగులకు సరైన మందులు లేక ఎంతో ఇబ్బందులకు గురవుతున్నారని, రోగుల పట్ల డాక్టర్లు నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరైన పద్ధతి కాదని, ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్, డివిజన్ లోని లయన్స్ టౌన్, అంజయ్య నగర్, శాంతినికేతన్ కాలనీలోని యూ.పీ.హెచ్.సి, బస్తీ దావఖానా లను, స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి పర్యటించి, హాస్పిటల్ లోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బస్తి దావఖానాకు వచ్చే రోగులకు మందులు లేక విలవిలాడుతున్నారని, తన దృష్టికి రావడంతో బస్తిలోని దావఖానాలను ఆయన పర్యటించారు.

ఈ సందర్భంగా కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ మాట్లాడుతూ... పేద ప్రజల కోసం గత బిఆర్ఎస్ ప్రభుత్వం బస్తి దావఖానాలను ఏర్పాటు చేస్తే, బస్తీ దావఖానాలలో రోగులకు మందులు లేక ఎంతో ఇబ్బందులు పడుతున్నారని, తక్షణమే మందుల కొరత లేకుండా చూడాలని అధికారులు కోరారు. హాస్పిటల్ కు వచ్చే పేద ప్రజల పట్ల డాక్టర్లు నర్సులు సరైన వైద్యంతో పాటు మందులు అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో %దీ=ా% పార్టీ నేతలు కర్రె జంగయ్య, మక్కల నర్సింగ్ రావు, సయ్యద్ ఇజాజ్, గడ్డం నర్సింగ్ రావు, ఇర్ఫాన్ బాయ్, మేకల హరినాథ్, బుర్రి యాదగిరి, మట్టి శ్రీనివాస్, మేరాజ్ భాయ్, మక్కల సత్యనారాయణ, పోచయ్య, బాలరాజు, శ్రీనివాస్ రెడ్డి, సాయి ప్రతాప్, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణను చేపట్టాలని ఏకసభ్య కమిషన్ కు వినతి

**ఎస్సీ ఏబిసిడి వర్గీకరణకు జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ సంపూర్ణ మద్దతు**

**ఎస్సీ లోని 59 ఉపకులాలకు జనాభ ప్రకారం రిజర్వేషన్ అమలు చేయాలి**

**జనసేన పార్టీ సీనియర్ నాయకుడు సాంబశివుడు**

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ డిసెంబర్ 03:

ఎస్సీల ఏబిసిడి వర్గీకరణను జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ లను తక్షణమే అమలు చేయాలని, జనసేన పార్టీ సీనియర్ నాయకుడు



బైరపోగు సాంబశివుడు తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం హైదరాబాదులోని రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ఏకసభ్య కమిషన్ జస్టిస్ డాక్టర్ షమీమ్ అక్తార్ ను కలిసి ఎస్సీ వర్గీకరణ ద్వారా 59 కులాలకు జనాభా దమాష ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సాంబశివుడు మాట్లాడుతూ... ఎస్సీ వర్గీకరణపైన సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పును జనసేన పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్వాగతించారని, జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇన్ చార్జీ వేమూరి శంకర్ గౌడ్ ఎస్సీ వర్గీకరణకు మద్దతు ఇస్తూనే ఎస్సీ కులాలలో ఐక్యతను చాటుతూ అందరికి సమాన అవకాశాలు కల్పించాలని, సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నామని తెలిపారు. అందులో భాగంగానే జనసేన పార్టీలో ఉండే మాదిగ నాయకులు అందరు కలిసి ఏకసభ్య కమిషన్ ను కలిసి తక్షణమే ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని వినతిపత్రం ఇవ్వడం జరిగిందాని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు ముక్కురాల కృష్ణ, రమేష్, స్వామి, లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.



# బంగారం వ్యాపారి హత్య కేసు నిందితుల అరెస్ట్

**-కేసును చేదించిన పోలీసులకు నగదు రివార్డు ప్రకటించిన ఎస్పీ రావుల గిరిధర్**

**-నిందితుల నుంచి 70 లక్షలు స్వాధీనం**

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

బంగారం వ్యాపారి హత్య కేసులో నలుగురు నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ తెలిపారు. మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో పలు విషయాలను వెల్లడించారు. నాగర్ కర్నూల్ జిల్లా బిజినపల్లి మండల కేంద్రంలో రాజస్థాన్ కు చెందిన దీపక్ అనే మార్వాడి వ్యాపారి ధనలక్ష్మి నగల దుకాణం నిర్వహిస్తున్నాడని చెప్పారు. వ్యాపారంలో నష్టాలు వచ్చాయని నగల దుకాణానికి గుంటూరు జిల్లా మంగళగిరి కి చెందిన శేషు వెండితో తయారుచేసిన నగలను సరఫరా చేస్తుండడంతో ఆయనను ఎలాగైనా తుద ముట్టించి ఆయనకు బాకీ ఉన్న డబ్బులతో పాటు అతని దగ్గర ఉండే డబ్బులను దోచుకునే ప్రయత్నంలో భాగంగా మరో ముగ్గురు రాజస్థాన్ కు చెందిన వ్యక్తులను పిలిపించి హత్యకు పూనుకున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో వెండి నగల వ్యాపారి శేషు ను చిన్నంబావి మండలం వెలగొండ గ్రామ సమీపంలో రోడ్డు పక్కన పడేసి వెళ్ళిపోయారు. మృతుడికి సంబంధించిన సమాచారాన్ని ప్రత్యేక పోలీసు బృందం సేకరించి హత్యకు గల కారణాలను కనుక్కొని దీపక్‌తో పాటు రమేష్, జగదీష్ భార్వాడ్, ముఖేష్ మేఘాల్ లను అరెస్టు చేసి 70 లక్షలు స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కేసును చేదించడంలో ప్రతిభ చూపిన వనపర్తి సిఐ కృష్ణ, సీసీఎస్ సీఐ రవిపాల్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నరేష్, సిసిఎస్ ఐ లు రామరాజు, వేణు, తిరుపతి రెడ్డి, గోపాల్పేట ఎస్సై నరేష్, పట్టణ ఎస్ఐ హరిప్రసాద్ పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించి నగదు రివార్డును ప్రకటించారు.

# గురుకుల పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్, ఎమ్మెల్యే

**విద్యార్థులకు విద్యతోపాటు నాణ్యమైన భోజనం అందించాలి**

**విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనం చేసిన కలెక్టర్ ఎమ్మెల్యే**

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ డిసెంబర్ 03:

సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గం మహేంద్ర హిల్స్ లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిషెట్టి, కంటోన్మెంట్ శాసన సభ్యుడు శ్రీ గణేష్ లు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా గురుకుల పాఠశాల విద్యార్థులతో కలిసి కలెక్టర్ అణుదీప్, కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ భోజనం చేశారు. గురుకుల పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న భోజన సదుపాయాలు మౌలిక వసతులను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల లో ఉన్న వంటగదిని పరిశీలించి కూరగాయలు, నిత్యవసర వస్తువులకు సంబంధించి మెనూతో పాటు వంట గదిలో నిలువ ఉంచే వస్తువులను రిజిస్టర్ ను పరిశీలించారు. పాఠశాలల్లో పరిశుభ్రమైన నాణ్యమైన ఆహారం



అందించాల్సిన బాధ్యత పాఠశాల యాజమాన్యంపై ఉందని అన్నారు. గురుకుల పాఠశాలలో ఉన్న వంటగదిని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. గురుకుల పాఠశాల ల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తూ, కనీస సౌకర్యాలు కల్పిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. విద్యార్థులకు ఆహారం విషయంలో ఎలాంటి ఇబ్బందులూ లేకుండా చూడాలని పాఠశాల యాజమాన్యానికి సూచించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గురుకుల పాఠశాలల్లో నాణ్యమైన ఆహారంతో పాటు సకల సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. గురుకుల పాఠశాల భవనానికి కాంపౌండ్ వాల్ నిర్మాణానికి కలెక్టర్ దృష్టికి తీసుకు రావడం జరిగిందని, త్వరలోనే నిధులు మంజూరయ్యే విధంగా సీఎం దృష్టికి తీసుకు వెళ్తానని తెలిపారు. కలెక్టర్ అనుదీప్ ను, ఎమ్మెల్యే శ్రీ గణేష్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సునీత, హాస్టల్ సిబ్బంది, స్థానిక నేతలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అమరుడు శ్రీకాంతాచారి త్యాగం చిరస్మరణీయం

ఫోకస్ న్యూస్, ఓల్డ్ బోయిన్ పల్లి కంటోన్మెంట్ డిసెంబర్ 03:

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఒంటిపై పెట్రోల్ పోసుకుని నిప్పు అంటించుకున్న, ఉద్యమ వీరుడు శ్రీకాంత్ చారి వారి త్యాగాన్ని యావత్తు తెలంగాణ సమాజం మర్చిపోదని, ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ అన్నారు. మంగళవారం ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శ్రీకాంత్ చారి వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన



కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ హాజరయ్యారు. మొదటగా బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి, శ్రీకాంతాచారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నేతలు కర్రే జంగయ్య, మక్కల నర్సింగ్ రావు, సయ్యద్ ఇజాజ్, గడ్డం నర్సింగ్ రావు, ఇర్ఫాన్ బాయ్, మేకల హరినాథ్, బుర్రి యాదగిరి, మట్టి శ్రీనివాస్, మేరాజ్ భాయ్, మక్కల సత్యనారాయణ, పోచయ్య, బాలరాజు, శ్రీనివాస్ రెడ్డి, రాజు, సాయి ప్రతాప్, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వము ఒక సంవత్సర వైఫల్యాలను ఎండగడుతున్న జిల్లా అధ్యక్షులు శ్రీమతి శ్రీ గోదావరి అంజిరెడ్డి

నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ( స్టేట్ కోఆర్డినేటర్ బామిని రఘుపతి) డిసెంబర్ :3

సంగారెడ్డి పట్టణంలో కాంగ్రెస్ ప్రభుత్వ ఒక సంవత్సర వైఫల్యాలను ఎండగడుతున్న జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి శ్రీ గోదావరి అంజిరెడ్డి సంగారెడ్డి అసెంబ్లీ బైక్ ర్యాలీ సదాశివపెట్ పట్టణంలో బీజేపీ జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి శ్రీ గోదావరి అంజిరెడ్డి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా గోదావరి అంజిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి 6.గ్యారంటీల పేరుతో ఎన్నో అబద్ధాలను ప్రచారం చేసి నేడు అధికారంలోకి వచ్చాక వాటిని తుంగలోతొక్కి అన్ని వర్గాలను మోసం చేసిందని కాంగ్రెస్ వైఫల్యాలను ప్రతి గ్రామంలో ప్రజలకు వివరించడం కోసమే బీజేపీ బైక్ ర్యాలీ బహిరంగసభలకు శ్రీకారం చుట్టింది అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మాణిక్ రావు , సీనియర్ నాయకులు సురేందర్ ,పట్టణ అధ్యక్షులు శ్రీనివాస్, మండల అధ్యక్షులు సుధాకర్, సంగారెడ్డి మండల అధ్యక్షులు పాపయ్య, బీజేపీ,%దీజేవీ% నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఎస్సీ వర్గీకరణలో బైండ్ల కులానికి న్యాయం చేకూర్చాలి

**బైండ్ల భవనీయ సంఘం**

తొర్రూరు(నేటి ఫోకస్ న్యూస్)డిసెంబర్ 03



ఏకసభ్య కమిషన్ ను కలిసి వినతి పత్రం ఇస్తున్న రాష్ట్ర అధ్యక్షులు ఏదుల్ల గౌరీశంకర్ సుప్రీం కోర్ట్ తీర్పు నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణకు ఏకసభ్య కమిషన్ నియమించింది. ఈ సందర్భంగా ఏకసభ్య కమిషన్ జస్టిస్ షమీమ్ అక్తర్ కలిసి బైండ్ల కులాన్ని సామజికంగా, ఆర్థికంగా, విద్య, ఉద్యోగ, ఉపాధి రాజకీయంగా వెనుకబడిన కులంగా గుర్తించాలని రాష్ట్ర కమిటీ సభ్యులతో కలసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్బంగా కమిషన్ తో మాట్లాడుతూ 2011 జనాభా గణంకాల ప్రకారం కేవలం 19000 వేల జనాభా మాత్రమే బైండ్ల కులాన్ని చూపించారాని అవి తప్పుడు లెక్కలుగా పరిగణించి, ప్రస్తుతం జరుగుతున్న సర్వే ప్రకారం బైండ్ల జనాభాను పరిగణలోకి తీసుకొని సుమారు 6 లక్షల పైచిలుకు జనాభా కలిగిన బైండ్ల కులానికి న్యాయం చేయాలని అన్నారు. బైండ్ల పూజారులు గ్రామదేవతల పండుగలు చేసుకుంటూ జీవనం సాగిస్తారని తెలియయజేస్తూ కమిషన్ ముందు జమిడీక సుతి వాయిద్యాలతో బైండ్ల పూజారులైన రాష్ట్ర ఉపాధ్యక్షులు పులి యాదగిరి, ఏర్పుల ఎల్లయ్య, మరియు చిన్నపాక శంకర్ చేత కళా ప్రదర్శన ఇప్పించారు. కమిషన్ ఆ కళా ప్రదర్శనను నిషితంగా పరిశీలించి వీడియో రికార్డు చేసుకొని ప్రభుత్వ నివేదికలో పొందుపరుస్తమన్నారు. సుమారు గంటకు పైగా కమిషన్ ముందు రాష్ట్ర కమిటీ బైండ్ల కులం వెనుకబాటుతనం గురించి చర్చించారు. ఏకాసారుప్యత కలిగిన సమూహాలైన గ్రామదేవతల పూజారులు బైండ్ల, పంబాల, కొలుపుల ద్యావతి, అసాదుల మరియు పోతారాజులను ఎస్సీ- ఏ జాబితాలో చేర్చి 7 శాతం తగ్గకుండా రిజర్వేషన్ కల్పించాలని కమిషన్ ముందు విజ్ఞప్తి చేయడమైనది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఏర్పుల భాస్కర్, రాష్ట్ర ముఖ్య సలహాదారులు చిట్టంపల్లి శ్రీనివాస రావు,రాష్ట్ర కోశాధికారి ముప్పాళ్ల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



## కస్తూరిబా గాంధీ విద్యాలయాన్ని సందర్శించిన టిఆర్ఎస్ పార్టీ విద్యార్థి విభాగం

అచ్చంపేట నియోజకవర్గం (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి) ఆర్ భరత్ డిసెంబర్ 3

బి.ఆర్.ఎస్ పార్టీ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో అచ్చంపేట నియోజకవర్గం నడింపల్లిలో ఉన్న కస్తూరిబా గాంధీ విద్యాలయంలో ఆకస్మిక తనిఖీ చేసిన బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు కొర్ర వంశి నాయక్ . రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులపై చేస్తున్నటువంటి నిర్లక్ష్యాన్ని తీవ్రంగా ఖండిస్తూ విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ కాకుండా ఆహారం విషయంలో గాని విద్యా విషయంలో గాని తదితర విషయాల్లో ప్రభుత్వం విద్యార్థుల పట్ల శ్రద్ధ వహించాలని చెప్పేసి బి.ఆర్.ఎస్ పార్టీ యువ నాయకుడు కోరాడం జరిగింది. గతంలో కెసిఆర్ గారి ప్రభుత్వంలో విద్యార్థుల పట్ల ఎంతో శ్రద్ధ వహించి కొన్ని వేల మంది విద్యార్థులను భవిష్యత్తును గురుకులాల ద్వారా తీర్చిదిద్ది ఈరోజు వారి యొక్క జీవితానికి బంగారు బాటలు వేసినటువంటి ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ది కానీ నేడు చూసుకుంటే కాంగ్రెస్ పాలనలో ప్రజా పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అశ్రద్ధ వహిస్తూ విద్యార్థుల పట్ల తిండిలో సైతం ఎలుకలు బల్లులు పురుగులు వున్న ఆహారాన్ని విద్యార్థులకు అందజేస్తూ విద్యార్థుల యొక్క ఆరోగ్యాన్ని ఖరాబు చేస్తున్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం దీన్ని తీవ్రంగా బి.ఆర్.ఎస్ పార్టీ యువజన విభాగం అదేవిధంగా విద్యార్థి విభాగం ఖండిస్తూ ఉన్నది. నడింపల్లి కేజీబీవీ లో విద్యార్థుల పట్ల శ్రద్ధ వహించాలని ప్రిన్సిపల్ కుసుమ ని కోరడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో నాయకులు రాజేష్, రాకేష్ , రవి, రాజు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు .

## తెలంగాణ రాష్ట్ర వన్యప్రాణుల బోర్డు సభ్యునిగా అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

అచ్చంపేట నియోజకవర్గ నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఆర్ భరత్ డిసెంబర్ 3



తెలంగాణ రాష్ట్రం మన్నె ప్రాణుల బోర్డుకు నూతన సభ్యులను నియమిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది అందులో భాగంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని చైర్మన్ గా, అటవీశాఖ మంత్రి ని వైస్ చైర్మన్ గా ఉండే ఈ బోర్డులో నల్లమల్ల ప్రాంతానికి రాశి అచ్చంపేట శాసన సభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణను సభ్యునిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగినది. అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఉండడంతో ఈ అవకాశము ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా ఏ అవకాశం కల్పించినందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేయడం జరిగినది.

# దివ్యాంగులకు అండగా ఉంటా

**-అంగవైకల్యం దేనికి అడ్డు కాకూడదు.**

**సమాజంలో వారు అందరితో సమానమే**

**-వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి**

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:



వనపర్తి నియోజకవర్గ పరిధిలోని దివ్యాంగులందరికీ తాను ఎల్లవేళలా అండగా ఉంటానని ఎవరు అధైర్య పడకూడదని సమాజంలో దివ్యాంగులు సైతం అందరితో సమానంగా ఉండాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ దివ్యాంగులకు మంజూరు చేస్తామన్న 6000 పెన్షన్ ను ప్రభుత్వం త్వరలోనే మంజూరు చేస్తుందన్నారు. గతంలో %ూ=% హయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం వనపర్తిలో దివ్యాంగులకు ప్రత్యేక భవన నిర్మాణానికి జిల్లా వైద్య కళాశాల పక్కన స్థలం కేటాయిస్తూ ప్రొసిడింగ్ ఇస్తున్నామని త్వరలోనే భవన నిర్మాణం కావలసిన ఏర్పాట్లు చేస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. దివ్యాంగులలోను కొందరికి ఇల్లు ఉండి ఉంటాయని ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయిస్తామని %మీూా% హామీ ఇచ్చారు. వీల్ చైర్ ఎలక్ట్రికల్ స్కూటీలు అవసరం ఉన్న వారందరికీ సైతం వాటిని మంజూరు చేయిస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. దివ్యాంగులూ ఎందులోనూ తీసిపోరని రానున్న లోకల్ బాడీ ఎన్నికల్లో వాడు సైతం పోటీ చేయాలని కాంగ్రెస్ పార్టీ చేపట్టే సర్వే ప్రకారం విజయవకాశాలున్న ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ పార్టీ బీఫామ్ అందజేస్తామని ఎమ్మెల్యే వారిని ప్రోత్సహించారు. ఈనెల 21న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వనపర్తికి వస్తున్నారని ఈ సందర్భంగా మన పార్లమెంట్ సభ్యులు మల్లురవి సారథ్యంలో అన్ని రకాల ఉపాధి అవకాశాలకు సంబంధించిన ఉద్యోగమేలను నిర్వహిస్తున్నామని అందులోనూ అర్హత గల దివ్యాంగులు అందరూ దరఖాస్తులు చేసుకోవచ్చని ఎలాంటి అనుమానాలు ఉన్న స్థానికంగా ఉండే ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మీరు మీ అనుమానాలను నివృత్తి చేసుకోవాలని ఆయన సూచించారు. వనపర్తి నియోజకవర్గం లో స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ కేంద్రాన్ని సైతం త్వరలోనే ప్రారంభించనున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి, స్థానిక సంస్థల కలెక్టర్ సంచిత్ గాంగ్వార్, డిసిసిబి చైర్మన్ మామిళ్లపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మహేష్, జిల్లా సంక్షేమ శాఖ అధికారులు, దివ్యాంగుల జిల్లా అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విద్యతో పాటు సేవా దృక్పథం అమూల్యమైనది

**-35 ఏళ్ల లో అనేకమంది విద్యార్థులను ఉన్నత ఉద్యోగాల్లో నిలిపినా సంస్థ....**

**-నిరుపేద విద్యార్థులకు నిలయంగా మారిన శ్రీ చైతన్య విద్యాలయం...**

**-చదువుతోపాటు అన్ని రంగాల్లో ప్రభంజనం కొనసాగించటం అమోఘం...**

**-వికలాంగులకు నిత్యవసర సరుకులు ,దుస్తులు పంపిణీ చేసిన వైనం**

నేటి ఫోకస్ న్యూస్ బోనకల్లు మాగి ముఖేష్:



నాణ్యమైన విద్యుత్ తో పాటు సేవా దృక్పథం కలిగి ఉండటం చాలా అమూల్యమైన సంకల్పమని చింతకాని తాసిల్దార్ కూరపాటి అనంతరాజు కొనియాడారు తూటికుంట్ల శ్రీ చైతన్య విద్యాలయంలో పూర్వ విద్యార్థుల సహకారంతో అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవము సందర్భంగా అనేకమంది వికలాంగులకు నిత్యవసర సరుకులతో పాటు దుస్తులను మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ తూటికుంట్ల పరిసర ప్రాంతంలో శ్రీ చైతన్య విద్యాలయాన్ని స్థాపించి 35 గడించిందన్నారు ఈ 35ఏళ్ల లో విద్యాసంస్థల సర్వీస్ లో అనేకమంది విద్యార్థులను ఉన్నత స్థాయిలో ఉన్నత ఉద్యోగాలలో ఉద్యోగాలు చేయటం హర్షించదగిన విషయం అన్నారు అంతేకాకుండా నిరుపేదలకు ,నిరుపేద విద్యార్థులకు శ్రీ చైతన్య విద్యాసంస్థలు నిలియంగా మారిందన్నారు చదువుతోపాటు సామాజిక సాంస్కృతిక రంగాల్లో విద్యార్థులు రాణించడం అభినందనీయమన్నారు ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా నిరుపేద వికలాంగులకు దుప్పట్లు నిత్యవసర సరుకులు పంపిణీ చేయటం విద్య దానంతో పాటు అన్నదానం చేయటం ఎంతో గొప్ప విషయం అన్నారు సమాజంలో పుట్టగొడుగుల కార్పోరేట్ స్కూల్స్ ఉన్నాయని ఇలాంటి సేవా దృక్పథం కలిగినటువంటి వారు చాలా అరుదుగా ఉంటారని వారు అన్నారు ప్రస్తుతం చదివే విద్యార్థులు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాల అధిరోహించాలని కోరుకుంటున్నానని ఆయన ఆకాంక్షించారు అనంతరం వికలాంగులకు నిత్యవసర సరుకులు బట్టలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య విద్యాసంస్థల అధినేత షేక్ హుస్సేన్ ఆ విద్యాలయం ప్రిన్సిపాల్ షేక్ సఫియా ఉపాధ్యాయులు ఉపాధ్యానీయులు విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

**అధ్యక్షురాలు శివరాత్రి సుగుణ**

పెద్దవంగర నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు డిసెంబర్ 03

దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని దివ్యాంగుల సంఘం నియోజకవర్గ అధ్యక్షురాలు శివరాత్రి సుగుణ కోరారు. మంగళవారం మండల కేంద్రంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని మండల కమిటీ సమావేశం నిర్వహించారు. దివ్యాంగుల సంఘం మండల అధ్యక్షులు ముస్కు శోభన్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో సుగుణమ్మ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... దివ్యాంగుల అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని కోరారు. దివ్యాంగులకు ట్రై సైకిళ్ళ, ఎలక్ట్రికల్ వాహనాలు అందించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రూ. 6 వేల పింఛన్ అమలు చేయాలని కోరారు. దివ్యాంగుల ఐక్యతతోనే సమస్యల పరిష్కారం సాధ్యమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు ముద్దసాని సురేష్ , నాయకులు తోటకూరి శ్రీనివాస్ , దుంపల కుమారస్వామి, జలగం ప్రభాకర్, జిలుకర సైదులు, దివ్యాంగులు పాల్గొన్నారు.

## బోనకల్ గ్రామ ఐద్వా మహాసభ

నేటి ఫోకస్ న్యూస్,బోనకల్లు మాగి ముఖేష్:



బోనకల్ గ్రామంలో మంగళవారం వీరనారి మల్లు స్వరాజ్యం ప్రాంగణమునందు ఐద్వా గ్రామ మహాసభ ఉప్పర నవ్య అధ్యక్షతన జరిగినది. ఈ మహాసభకు ఐద్వా బోనకల్ మండల కమిటీ సభ్యులు తెల్లాకుల రజిని హాజరై మాట్లాడుతూ మహిళ సంఘాల పోరాట ఫలితంగా అనేక విజయాలు సాధించామని, రాజ్యాధికారంలో , ఉద్యోగాలలో రిజర్వేషన్లు సాధించామని, మంగళవారం నాడు మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాలలో రాణిస్తున్నారని ఇందుకు మహిళలు గర్వపడాలని, మహిళలకు ఎక్కడ అన్యాయం జరిగిన వారికి న్యాయం జరిగేంత వరకు మహిళ సంఘాలు ముందుకు వచ్చి పోరాడాలని, ఎన్నో విజయాలు సాధించిన మహిళలు కొంతమంది కామాంధుల కబంధ హస్తాలకు చిన్నారులు, బాలికలు అత్యాచారానికి, హత్యకు గురవుతున్నందుకు చాలా విచారించదగిన విషయమని చెప్పారు. అనంతరం మహాసభ నూతన కమిటీని ఎన్నుకున్నది. గ్రామ ఐద్వా కార్యదర్శిగా ఉప్పర నవ్య, అధ్యక్షురాలుగా గద్దె స్వాతిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మహాసభలో గుద్దేట తిరుపతమ్మ, మంద వాణి,గద్దల ఝాన్సీ, ఉప్పర నాగలక్ష్మి, మంద మరియమ్మ, మంద మహబూబ్, గంగుల సరోజిని పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి యాభై కేజీల బియ్యం ఆర్థిక సహాయం

**మంగళపెల్లి శ్రీనివాస్ మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్**

తొర్రూర్(నేటి ఫోకస్ న్యూస్)డిసెంబర్ 03



తొర్రూర్ మున్సిపాలిటీలోని అరవ వార్డు అంబేద్కర్ నగర్ కి చెందిన కుంటకొమ్ము పెద్ద సోమయ్య (72) ఇటీవల గుండెపోటుతో ఆకస్మాత్తుగా మరణించగా ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశానుసారం మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ మంగళపెల్లి శ్రీనివాస్ మంగళవారం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి 50 కేజీల బియ్యం ఆర్థిక సహాయాన్ని అందచేసారు. ఈ సందర్భంగా మృతుని కుటుంబ సభ్యులు మాట్లాడుతూ..పేద కుటుంబాల్లో ఎవరు మరణించిన మానవతావాదిగా స్పందించి సహకారం అందించిన మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ మంగళపెల్లి శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షులు రాయిశెట్టి ఉపేందర్, కుంటకొమ్ము యాకయ్య, రాయిశెట్టి చంద్రయ్య, డిష్ యాకయ్య, విద్యాసాగర్, బాలకృష్ణ, బందు యాకాయ్య, మురళి, టీచర్ యాకయ్య, ప్రతాప్ చిన్ని, సతీష్, దయాకర్ శేఖర్, అచ్చిబాబు మంజుల తదితరులు పాల్గొన్నారు.

# మంచినీటి సౌకర్యం కల్పించాలి

తొర్రూర్(నేటి ఫోకస్ న్యూస్)డిసెంబర్ 03



పట్టణ కేంద్రంలోని 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో మంచినీటి సౌకర్యం లేక ఆయా గ్రామాల నుంచి వచ్చిన రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ప్రగతిశీల యువజన సంఘం (పి వై ఎల్ ) జిల్లా ప్రధాన కార్యదర్శి కందాల రంగయ్య అన్నారు. పివైఎల్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మంగళవారం వారు తొర్రూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆ సంఘం నాయకులు స్థానిక నాయకులతో కలిసి సందర్శించి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా రంగయ్య మాట్లాడుతూ.. .వైద్యం కోసం వచ్చిన రోగులకు కనీసం మంచినీరు, మూత్రశాల సౌకర్యం కూడా లేదని అన్నారు. అన్ని రకాల పరీక్షలు నిర్వహిస్తున్నామని పేరుతో పిహెచ్సి వైద్యులు కాలయాపన చేయటం అవసరమగు మందులను అందుబాటులో ఉంచకుండా బయట కొనుక్కోమని రోగులకు చెప్పడం లాంటి సమస్యలు పరిష్కరించాలని అన్నారు. ఏడు వేల ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని అన్నారు. వంద పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేశామని నాయకులు చెప్పుకు ంటున్న ఆ ప్రయత్నాలు ఏవి కనిపించడం లేదని ఆయన అన్నారు. 100 పడకల హాస్పిటల్ కు సంబంధించిన స్టాప్ నేడు వైద్య సేవలు అందించకుండా కాలయాపన చేయాల్సి వస్తుందని అన్నారు. పేద సామాన్య ప్రజలు ప్రైవేట్ హాస్పిటల్స్ కు పోయి వేలకు వేలు ఖర్చు చేస్తూ వైద్య సేవలు పొందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పి వై ఎల్ రాష్ట్ర నాయకులు బంగారు శ్రీనివాస్ డివిజన్ కార్యదర్శి ధారావత్ సంతోష్ మురళి నవీన్ తదితరులు ఈ సర్వే కార్యక్రమంలో పాల్గొన్నారు...

## ఘనంగా ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు

నేటి ఫోకస్ న్యూస్, (రఘునాథపాలెం)-డిసెంబర్ 3:




మహాత్మ జ్యోతిరావు పూలే రఘునాథపాలెం బాయ్స్ పాఠశాలలో ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులకు క్విజ్ కాంపిటీషన్, వ్యాసరచన కాంపిటీషన్, మరియు డ్రాయింగ్ కాంపిటీషన్ నిర్వహించారు అనంతరం తెలంగాణ సాంప్రదాయపద్ధంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు విద్యార్థులు ధరించిన విధంగా వేషధారణ అందరిని ఆకట్టుకున్నది ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సంజీవరావు గారు ఏటీపీ లివింగ్స్టన్ గారు డిప్యూటీ వార్డెన్ నరేష్ గారు ఇతర పాఠశాల ఉపాధ్యాయుల పాల్గొన్నారు



## లంచం అడిగితే ఏసీబీ టోల్ ఫ్రీ నంబర్ 1064 సంప్రదించండి..

**జిల్లా కలెక్టర్ డా.సత్య శారద**

వరంగల్(నేటి ఫోకస్ న్యూస్)డిసెంబర్ 03

జిల్లాను అవినీతి రహిత జిల్లాగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ అవినీతి నిరోధక శాఖకు సహకరించాలని జిల్లా కలెక్టర్ డా. సత్య శారద జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు. ఏసీబీ వారోత్సవాల్లో భాగంగా, కలెక్టరేట్ లో ఏసీబీ శాఖ రూపొందించిన కరపత్రం, పోస్టర్స్ విడుదల చేసిన అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ%ొ% అవినీతిని తరిమేద్దాం దేశాభ్యుదయానికి పునాదులు వేద్దామన్నారు. ఎవరైనా లంచం అడిగితే ఇవ్వకండి, ఏ ప్రభుత్వ ఉద్యోగి అయినా మీ పని చేయుటకు లంచం అడిగితే ఏసీబీ టోల్ ఫ్రీ నెంబర్ 1064 సంప్రదించి ప్రతి ఒక్కరూ అవినీతి నిరోధక శాఖకు సహకరించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏసీబీ వరంగల్ రేంజ్ డీఎస్పీ సాంబయ్య ,ఇన్స్పెక్టర్ రాజు పాల్గొన్నారు.

## ఉమామహేశ్వర స్వామి నిత్య అన్నదానానికి విరాళం

అచ్చంపేట నియోజకవర్గం నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఆర్ భరత్

శ్రీశైలం ఉత్తర ద్వారమైన శ్రీ ఉమామహేశ్వర దేవస్థానం శ్రీ ఉమామహేశ్వర స్వామి సన్నిధిలో నిర్వహించే నిత్య అన్నదానానికి వనపర్తి వాస్తవ్యులైన విజయలక్ష్మి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి వారి భర్త కీర్తిశేషులు నరసింహ రెడ్డి జ్ఞాపకార్థం 25వేల రూపాయలను విరాళముగా ఇవ్వడం జరిగినది, అదేవిధంగా మామిళ్ళపల్లి గ్రామస్తులైన లక్ష్మి వారి యొక్క భర్త కీర్తిశేషులు అయిన కాశన్న జ్ఞాపకార్థం నిత్య అన్నదానానికి 10,016 రూపాయలు విరాళంగా ఇవ్వడం జరిగినది. వారికి ఉమామహేశ్వర దేవస్థాన చైర్మన్ బేరం మాధవరెడ్డి ఘనంగా సన్మానం చేసి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ డైరెక్టర్ పవన్ ఏవో శ్రీనివాసరావు ఆలయ సిబ్బంది అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదరణ సేవ ఫౌండేషన్ కి బియ్యం సరుకులు వితరణ

నేటి ఫోకస్ న్యూస్ మధిర మాగి ముఖేష్:

మధిర పట్టణం సుశీల డిగ్రీ కాలేజ్ రోడ్ లో ఆదరణ సేవ ఫౌండేషన్ లో విజయవాడ వాస్తవ్యులు దొడ్డ గోపాల్ రావు భారతి కుమారుడు వెంకటేష్ పుట్టినరోజు సందర్భంగా వృద్ధులకి మతిస్థిమితం లేని వారికి బియ్యం నిత్యవసర సరుకులు అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి హరిణి బియ్యం సరుకులు అందజేసిన గోపాల్ రావు కి ప్రత్యేక ధన్యవాదాలు వెంకటేష్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దొడ్డ శ్రీనివాసరావు దాచేపల్లి ముత్యాలరావు మహంకాళి వెంకట శ్రీనివాసరావు కోనా సుబ్బారావు చలువాది చిన్న కృష్ణమూర్తి కొల్ల శ్రీనివాస్ రావు పాల్గొన్నారు.

## అమ్మాపురం గ్రామంలో కాసోజు శ్రీకాంతాచారి వర్ధంతి

తొర్రూర్(నేటి ఫోకస్ న్యూస్)డిసెంబర్ 03

తెలంగాణ మలి దశ పోరాటయోధుడు విశ్వకర్మ ముద్దుబిడ్డ కాసోజు శ్రీకాంతాచారి 15వ వర్ధంతి సందర్భంగా అమ్మాపురం గ్రామంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద శ్రీకాంతాచారి కి కొవ్వొత్తులతో నివాళులు అర్పించడంహో జరిగింది ఈ కార్యక్రమంలో విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ..తెలంగాణ మలి దశ తొలి అమరుడుహొశ్రీకాంతాచారి ఉద్యమానికి ఊపిరి పోసిన అమరవీరుడు శ్రీకాంత్ చారి త్యాగం తెలంగాణ ప్రజలు మరువలేరని అని తెలపడం జరిగింది.

అగ్నికి ఆహుతి అవుతూ 'జై తెలంగాణ' అంటూ దిక్కులు పెక్కటిల్లేలా నినదించిన పోరాట యోధుడు శ్రీకాంతా చారి అని చెప్పారు అరెస్టును, ఉద్యమకారులపై ప్రభుత్వ అణచివేతను సహించలేక ఆత్మబలిదానం చేసుకున్న తెలంగాణ అమరుడని తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో తన బలిదానంతో కోట్లాది తెలంగాణ గుండెలను కదిలించిన, తన అమరత్వంతో తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసిన శ్రీకాంతా చారిని ఈ తెలంగాణ గడ్డ ఎప్పటికీ మరువబోదని పేర్కొన్నారు .తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన ప్రాణత్యాగం చేసిన కాసోజు శ్రీకాంతా చారి వర్ధంతి సందర్భంగా.. వారి త్యాగాన్ని స్మరించుకుంటూ ఘన నివాళులర్పిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో కోటగిరి సంతోష్. గట్టు రాంబాబు. బూరుగు వీరేష్. పబ్బోజుహొశ్రీనివాస చారి. పబ్బోజు వెంకటేశ్వర్లు. పబ్బోజు భారత్ రాగి వెంకటరమణ చారి. రవి ప్రవీణ్ శర్మహొనరేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలకు రావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆహ్వానించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ

అచ్చంపేట నియోజకవర్గం (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి) ఆర్ భరత్ డిసెంబర్ 3



నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గ ప్రజల మండలంలోని మద్దిమడుగు గ్రామంలో కొలువుదీరిన శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి దేవస్థానం వార్షిక బ్రహ్మోత్సవాల డిసెంబర్ 11 నుంచి 15 వరకు జరిగే ఉత్సవాలకు నల్లమల్ల ముద్దుబిడ్డ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికీ మర్యాదపూర్వకంగా కలిసి రావాలని అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ తో కలిసి ఆహ్వాన పత్రికను ఇచ్చిన శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి దేవస్థానం చైర్మన్ దశావత్ రాములు నాయక్ అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఘనంగా సన్మానించి ఆంజనేయస్వామి జ్ఞాపికాన్ని ఇవ్వడం. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు వీరయ్య, దేవస్థానం ఈవో, కాంగ్రెస్ పార్టీ నాయకులు చత్రునాయక్, వెంకట్ రామ్ నాయక్, హనుమంత నాయక్, శ్రీనివాస చారి, అధికారులు చందు నాయక్ పాల్గొన్నారు.



# ఆ డైరెక్టర్‌తో చిరంజీవి మెగా ప్రాజెక్టు

ఒక్క సినిమా డైరెక్ట్ చేసిన వశిష్టకు, తన సినిమాను డైరెక్ట్ చేసే ఛాన్స్ ఇచ్చేశారు చిరంజీవి. ఆ సినిమానే 'విశ్వంభర'. ప్రస్తుతం షూటింగ్ శరవేగంగా జరుగుతున్నది. ఇదిలావుంటే.. 'విశ్వంభర' తర్వాత మరో కుర్ర డైరెక్టర్‌తో సినిమా చేయనున్నారట చిరంజీవి. తనెవరో కాదు, 'దసరా'తో నానికి భారీ విజయాన్ని ఇచ్చిన శ్రీకాంత్ ఓదెల. ప్రస్తుతం నానితోనే 'ప్యారడైజ్' అనే సినిమా చేస్తూ బిజీగా ఉన్నారు శ్రీకాంత్. ఈ సినిమా తర్వాత మెగా మూవీకి ఆయన రెడీ అవుతారనేది లేటెస్ట్ న్యూస్.

ఇటీవలే చిరంజీవికి ఆయన ఓ కథ వినిపించారని, ఆ కథ చిరంజీవికి కూడా బాగా నచ్చిందని, బౌండ్ స్క్రిప్ట్‌ని సిద్ధం చేయమని శ్రీకాంత్‌ని చిరంజీవి ఆదేశించారనేది ఫిల్మ్‌వర్గాల్లో బలంగా వినిపిస్తున్న టాక్. చిరంజీవి 'విశ్వంభర', శ్రీకాంత్ ఓదెల 'ప్యారడైజ్'.. ఈ రెండు సినిమాలు పూర్తయ్యాక, ఈ మెగా ప్రాజెక్ట్ ఉంటుందట. ఈ వార్త ఫిల్మ్ వర్గాల్లో పొక్కడంతో కుర్ర డైరెక్టర్లకు అవకాశాలిస్తూ భిన్నమైన ప్రయాణాన్ని చిరంజీవి సాగిస్తున్నారని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# వర్మ ముందస్తు బెయిల్‌పై మధ్యంతర ఉత్తర్వులు



ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ఫొటోలు మార్ఫింగ్ చేసి ఎక్స్‌లో పోస్ట్ చేసిన అంశంలో టాలీవుడ్ డైరెక్టర్ రాంగోపాల్ వర్మపై ప్రకాశం జిల్లా మద్దిపాడు పీఎస్‌లో కేసు నమోదైన విషయం తెలిసిందే. అయితే ఈ కేసులో ఏపీ పోలీసులు నోటీసులు జారీ చేసినప్పటికీ.. విచారణకు హాజరుకాని వర్మ ఏపీ హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ కూడా దాఖలు చేశాడని తెలిసిందే. తాజా ఈ కేసులో రాంగోపాల్ వర్మకు ఏపీలో హైకోర్టులో ఊరట లభించింది. ఇటీవల ముందస్తు బెయిల్ పిటిషన్‌పై ఆర్జీవీ దాఖలు చేసిన పిటిషన్లపై ఇవాళ విచారణ చేపట్టింది. ఇరుపక్షాల వాదనలు విన్న కోర్టు ముందస్తు బెయిల్ పిటిషన్‌పై మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. సోమవారం (ఈ నెల 9)వరకు వరకు అరెస్ట్ చేయొద్దని హైకోర్టు పోలీసులను ఆదేశించింది. కోర్టు తదుపరి విచారణను వచ్చే సోమవారానికి వాయిదా వేసింది. తనపై రాజ్యాంగ విరుద్ధంగా కేసు పెడుతున్నారని ఆర్జీవీ తన పిటిషన్‌లో పేర్కొన్నారు. తాను కామెంట్ చేసిన వ్యక్తులు కాకుండా.. సంబంధం లేని వ్యక్తులు తనపై కేసులు పెట్టారని పిటిషన్‌లో పేర్కొన్నారు. తనపై ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయకుండా ఆదేశాలు జారీచేయాలని కోర్టుకు నివేదించాడు వర్మ. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ..నేను పారిపోలేదు.. హైదరాబాద్‌లోని డెన్‌లో ఉన్నా. నాపై ఐదు కేసులు పెట్టడం వెనుక కుట్ర ఉంది. నా రిప్లైపై పోలీసులు స్పందిస్తే విచారణకు వెళ్తానన్నాడు. అరెస్ట్ చేస్తారనే ముందస్తు బెయిల్ పిటిషన్ వేశా. అభిప్రాయాలు తెలుసుకునేందుకు ట్వీట్లు పెట్టా. నా ట్వీట్ల వెనుక రాజకీయ దురుద్దేశం లేదని క్లారిటీ ఇచ్చాడు. మరి దీనిపై పోలీసులు ఎలా స్పందిస్తారనేది చూడాలి. ఈ కేసు ఏమైనా ఎమర్జెన్సీ కేసా? ఏడాది తర్వాత ట్వీట్ చూసిన అతనికి వారంలో అన్నీ అయిపోవాలనడంలో ఏమైనా అర్థం ఉంటదా అసలు.. హత్యకేసుల్లాంటి వాటికి సంవత్సరాలు తీసుకొని.. ఇప్పుడు ఎమర్జెన్సీ కేసుల కంటే ముందే వీటిని విచారించడమేంటని తనదైన శైలిలో కౌంటర్ వేయగా.. ఇప్పటికే ఈ వీడియో కూడా నెట్టింట వైరల్ అవుతోంది.



# నేనేం ఐటమ్ గర్ల్‌ను కాదు : తమన్నా

రజనీకాంత్ 'జైలర్'లో 'వా.. కావాలయ్యా.. దా.. దా..' అంటూ ఐటమ్ నంబర్లో చెలరేగిపోయింది తమన్నా. ఆ సినిమాలో ఆమె చేసింది చిన్న పాత్రే అయినా.. ఆ పాట, అందులో తమన్నా నాట్యాభినయం కొన్ని నెలలపాటు సోషల్ మీడియాను కుదిపేశాయనే చెప్పాలి. రీసెంట్‌గా 'స్త్రీ 2'లో కూడా ఓ చిన్న పాత్ర చేశారు తమన్నా. అందులో కూడా 'ఆజ్ కీ రాత్..' పాటలో సందడి చేశారు. ఆ సినిమా ఏకంగా 900కోట్ల క్లబ్‌లో చేరింది. దాంతో 'తమన్నా ఐటమ్ సాంగ్ చేస్తే సినిమా హిట్' అనే సెంటిమెంట్ మొదలైంది. మామూలుగానే సినిమావాళ్లకు సెంటిమెంట్లు ఎక్కువ. అందుకే.. దర్శక, నిర్మాతలంతా ఐటమ్ సాంగ్స్ చేయమంటూ తమన్నా ఇంటిముందు క్యూ కడుతున్నారట. దాంతో తమన్నా అసహనం వ్యక్తం చేశారు. రీసెంట్‌గా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూ లో ఆమె మాట్లాడుతూ 'నేను చేసిన పాటలు ఆ సినిమాల సక్సెస్‌లకు హెల్ప్ అవ్వడం ఆనందంగానే ఉంది. అందుకని, వరుసగా ఐటమ్ నంబర్లే చేయమంటే ఎలా? 'జైలర్' రజనీసార్ సినిమా అవ్వడంతో ఇష్టంతో చేశా. 'స్త్రీ2' డైరెక్టర్ అమర్ కౌశిక్ నాకు మంచి ఫ్రెండ్. తను అడగ్గానే కాదనలేక చేశా. అంతే తప్ప అదేపనిగా ఈ తరహా పాటలు చేయడానికి నేనేం ఐటమ్ గర్ల్‌ని కాదు..' అంటూ అసహనం వ్యక్తం చేసింది తమన్నా భాటియా.



# భక్తకన్నప్పలో మోహన్‌బాబు మనమరాళ్లు ఫస్ట్ లుక్ రిలీజ్



మంచు ఫ్యామిలీ నుంచి వస్తున్న మోస్ట్ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్ కన్నప్ప. దాదాపు రూ.100 కోట్ల బడ్జెట్‌తో వస్తున్న ఈ సినిమాను కలెక్షన్ కింగ్ మంచు మోహన్ బాబు నిర్మిస్తుండగా.. మంచు విష్ణు కథానాయకుడిగా నటిస్తున్నాడు. హిస్టారికల్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ చిత్రంలో ప్రభాస్‌తో పాటు బాలీవుడ్, కోలీవుడ్ అగ్ర తారలు నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ చిత్రానికి మహాభారతం సీరియల్ ఫేమ్ ముఖేష్‌కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే ఈ మూవీ నుంచి విష్ణుతో పాటు, మోహన్ బాబు, అక్షయ్ కుమార్, శరత్ కుమార్, ముఖేష్ రిషి తదితర ప్రముఖుల ఫస్ట్ లుక్‌లను పంచుకున్న చిత్రబృందం తాజాగా మంచు ఫ్యామిలీ నుంచి మరో ఇద్దరిని పరిచయం చేసింది. ఈ సినిమాలో ఇప్పటికే మంచు విష్ణు కొడుకు నటిస్తుండగా.. తాజాగా మంచు విష్ణు ఇద్దరు కూతుళ్లు అయిన అరియానా, వివియానా కన్నప్ప సినిమాలో నటిస్తున్నట్లు ప్రకటించారు. సోమవారం అరియానా, వివియానా పుట్టినరోజు సందర్భంగా.. ఈ విషయాన్ని మోహన్ బాబు తెలుపుతూ.. కన్నప్ప సినిమాతో నా మనవరాళ్లు అరియానా, వివియానా చిత్ర పరిశ్రమలోకి అడుగుపెడుతున్నందుకు ఆనందిస్తున్నాను. నటనపై వాళ్లకు ఉన్న అభిరుచి చూసి నాకెంతో గర్వంగా ఉంది. పరిశ్రమలో వారికి గుర్తింపురావాలని ఎంతోమందిలో స్ఫూర్తి నింపాలని కోరుకుంటున్నా అని మోహన్ బాబు రాసుకోచ్చారు.

# రాజమౌళి.. మహేష్‌బాబు బిజీ..బిజీ : నమ్రత

హాలీవుడ్ నుంచి వస్తున్న మోస్ట్ అవైటెడ్ ప్రాజెక్ట్ 'ముఫాసా- ది లయన్ కింగ్'. 2019లో వచ్చిన బ్లాక్ బస్టర్ చిత్రం 'ది లయన్ కింగ్' సినిమాకు ఈ చిత్రం ప్రీక్వెల్‌గా వస్తుంది. ఈ సినిమా డిసెంబర్ 20న ప్రపంచవ్యాప్తంగా ఇంగ్లిష్, హిందీ, తెలుగు, తమిళం భాషల్లో ఈ సినిమా విడుదల కానుంది. అయితే ఈ సినిమాకు తెలుగు వెర్షన్‌లో అగ్ర హీరో మహేశ్‌బాబు వాయిస్ ఓవర్ ఇస్తున్న విషయం తెలిసిందే. ఇందులో ప్రధాన పాత్ర అయిన 'ముఫాసా'కి బాలీవుడ్‌లో షారుఖ్ ఖాన్ వాయిస్ ఓవర్ ఇవ్వగా.. తెలుగులో మహేశ్ తన గాత్రాన్ని అందించారు. అయితే ఈ మూవీ విడుదల తేదీ దగ్గరపడటంతో ప్రమోషన్స్‌లో భాగంగా సినిమా పోస్టర్‌ని ఆదివారం హైదరాబాద్‌లో లాంచ్ చేశారు. ఇక ఈ వేడుకకు మహేశ్‌బాబు సతీమణి నమ్రతా శిరోద్కర్ ముఖ్య అతిథిగా హాజరుకాగా.. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నమ్రత మాట్లాడుతూ.. మహేశ్ ప్రస్తుతం రాజమౌళి సినిమాతో బిజీగా ఉన్నాడు. అందుకే ఈ వేడుకకు రాలేకపోయాడు. ఇది అనుకోకుండా జరిగింది. ఇది ఫ్యామిలీ ఎమోషనల్ రైడ్. మహేశ్ చాలా ఎంజాయ్ చేస్తూ డబ్బింగ్ చెప్పారు. తప్పకుండా అందరికీ నచ్చుతుందని తెలిపారు. దిగ్గజ దర్శకుడు రాజమౌళి, మహేశ్ బాబు కాంబోలో ఓ సినిమా తెరకెక్కనున్న విషయం తెలిసిందే. %యూవీడీ%29గా వస్తున్న ఈ ప్రాజెక్ట్ త్వరలోనే పట్టాలెక్కనుంది.






# సిల్క్‌స్మిత జీవితం ఆధారంగా..

సినిమా అంటే ఇష్టపడే ప్రతీ ఒక్కరికి పెద్దగా పరిచయం అక్కర్లేని పేరు సిల్క్ స్మిత. 80లలో అగ్రహీరోలతో కలిసి నటించి తన హాట్ హాట్ అందాలతో ఇండస్ట్రీని ఓ ఊపు ఊపింది. కైపెక్కించే కళ్లతో మత్తెక్కించే అందంతో కుర్రకారు గుండెల్ని పిండేసింది. సిల్క్ స్మిత ఉందంటే చాలు ఆ సినిమాకు బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల వర్షం కురవాల్సిందే. అయితే సిల్క్ జీవితాన్ని ఆధారంగా చేసుకుని పాన్ ఇండియా స్థాయిలో మరో బయోపిక్ వస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే బాలీవుడ్‌లో ది డర్టీ పిక్చర్ అంటూ సినిమా రాగా బ్లాక్ బస్టర్ అందుకుంది. ఇప్పుడు సౌత్ నుంచి సిల్క్ లైఫ్ స్టోరీపై మరో సినిమా రాబోతుంది. సిల్క్ స్మితా ది క్వీన్ ఆఫ్ ది సౌత్ అంటూ ఈ సినిమా రాబోతుండగా.. చంద్రికా రవి సిల్క్ పాత్రలో నటించబోతుంది. ఈ చిత్రంతో జయరామ్ అనే కొత్త దర్శకుడు ఇండస్ట్రీకి పరిచయం అవుతున్నాడు. కాగా నేడు సిల్క్ స్మిత జయంతి. ఈ సందర్భంగా మూవీ నుంచి గ్లింప్స్‌ను విడుదల చేశారు. ఈ గ్లింప్స్ చూస్తుంటే..

80లలో సిల్క్ స్మిత తన నటనతో ఎంత పాపులర్ అయ్యిందో చూడవచ్చు. మాజీ ప్రధాని ఇందిరా గాంధీ కూడా స్కిల్ స్మిత గురించి అడిగి తెలుసుకుంది అంటే ఎంత ఇంపాక్ట్ చూపించిందో చెప్పనవసరం లేదు. వచ్చే ఏడాది ఈ సినిమా తెలుగుతో పాటు, తమిళం, మలయాళం, కన్నడ, హిందో భాషల్లో ప్రేక్షకుల ముందుకు రానుంది.